TGTEL/25/A0827
# ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక
prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
సెల్ : 9440060406
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 276 | మంగళవారం 29-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

## మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారు

### సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావాలి సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యత ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రతిదీన్ మీడియా నెట్వర్క్ , అస్సాం ఆధ్వర్యంలో నిర్వహించిన ది కాంక్లేవ్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం నాణ్యమైన విద్య, న్యూట్రిషన్ ఆహారం అందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
చదువు వల్లే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరుకున్నారని చెప్పారు. చదువుకోవడం వల్లే మన్మోహన్ సింగ్ ప్రధాని స్థాయికి ఎదిగారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించడమే మా మొదటి ప్రాధాన్యత అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. అందుకే ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12 గా తరగతి వరకు ఎడ్యుకేషన్ కు ప్రాధాన్యతనిస్తున్నామని సీఎం వివరించారు. 12 వ తరగతి తర్వాత స్కిల్స్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. దీనికి
ఆనంద్ మహీంద్రా ను బోర్డ్ చైర్మన్ గా నియమించాం అని ఆయన తెలిపారు.
పేజి 2లో ▶




# రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

### విత్తనాల లభ్యత, సహజ వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయంలో రాష్ట్ర పురోగతిని వివరించిన అధికారులు




రబీ 2026--27 సీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చేపట్టిన చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణను జాతీయ స్థాయిలో ప్రదర్శించింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని పూసా ఎన్‌ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లోని భారతరత్న సి. సుబ్రమణ్యం ఆడిటోరియంలో సెప్టెంబర్ 28– 29 తేదీల్లో నిర్వహిస్తున్న రబీ 2026 జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ అధికారులు రాష్ట్ర ప్రగతిని వివరించారు.

# భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

### ప్రతి జిల్లాలో70 రెవెన్యూ గ్రామాలతో తొలి దశ సర్వే

- **నక్షాలు లేని మరో 413 గ్రామాల్లోనూ సమగ్ర భూసర్వే**
- **దశాబ్దాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూ భారతి లక్ష్యం**
- **రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



రాష్ట్రంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి భూసర్వే ఏకైక పరిష్కారమార్గమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గనిర్దేశం ప్రకారం భూసమస్యలకు సంబంధించి దీర్ఘకాలిక సమస్యల్లో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించడం జరిగిందని త్వరలో మరికొన్నింటికి పరిష్కారం చూపిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా నాలుగు గోడల మధ్య ఆలోచన చేయకుండా ప్రజల కోణంలో ఆలోచన చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి భూ పార్శిల్‌కు ప్రత్యేక గుర్తింపు, జియో కోఆర్డినేట్స్‌తో కూడిన మ్యాప్, ఎల్‌పీఎం నంబర్ అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి గారు వివరించారు
పేజి 2లో ▶

## సీఈసీ, భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి: మంత్రి ఉత్తమ్



సూర్యాపేట: కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇష్టం లేని వారి ఓట్లను తొలగిస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆరోపించారు. సీఈసీ ద్వారా ఓటరు జాబితాను ప్రభావితం చేస్తున్నారని విమర్శించారు.
సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిర్వహించిన ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. “ రాష్ట్రాల్లో ఓట్లు తొలగించి భాజపా అధికారంలోకి వస్తోంది. తొలగించిన ఓట్లు చేర్చే అవకాశం లేకుండా కుట్ర చేస్తున్నారు. తెలంగాణలో 30శాతం ఓట్లు ప్రభావితం అవుతున్నాయి. ఇలాంటి కుట్రలకు పాల్పడిన సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలి.
దేశంలో సీఈసీ, భాజపా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. సీఈసీని తొలగించేంత వరకు రాహుల్ నాయత్వంలో పోరాటం చేస్తూనే ఉంటాం. ఎన్ని కుట్రలు చేసినా.. రాహుల్ ప్రధాని కావడం ఖాయం” అని ఉత్తమ్ అన్నారు.
పేజి 2లో ▶

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### రూ. 60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు

- **రూ. 450 కోట్లతో 1.30 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు జమ**
- **నవంబర్ నుంచి 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం**
- **ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పెంపు**

రాష్ట్రంలో బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో బీసీ సంక్షేమ శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,




## భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం



భారత కోస్ట్‌గార్డ్ సమయస్ఫూర్తితో సముద్రంలో భారీ ప్రమాదం తప్పింది. ఒకవైపు ఇంజిన్ వైఫల్యం, మరోవైపు లీకేజీ కారణంగా బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు చేరడంతో సముద్రంలో అస్థిరంగా మారిన ఓ విదేశీ నౌకను నీటమునగకుండా కాపాడింది. ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 37 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.
ఐసీజీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎంటీ సీగల్ 9 అనే నౌక 23 మంది సిబ్బంది, 9,000 మెట్రిక్ టన్నుల పామాయిల్ లోడ్‌తో ఒడిశాకు వస్తోంది. అయితే.. ఆదివారం ప్రధాన ఇంజిన్ ఫెయిలయ్యింది. దీనికి తోడు బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు వేగంగా ప్రవేశించడంతో.. నౌక ప్రమాదకరంగా ఒకవైపు వంగిపోయింది.
పేజి 2లో ▶

## బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివైతే.. పోలీసుల పహారా ఎందుకు?: కేటీఆర్




హైదరాబాద్: బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివే అయితే.. పోలీసుల పహారా ఎందుకని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా బహదూర్‌గూడకు చెందిన రైతులతో తెలంగాణ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయే రైతులతో మాట్లాడారు.“బహదూర్‌గూడ రైతుల సమస్య గతంలో కేసీఆర్ దృష్టికి తెచ్చిఉంటే.. 10 నిమిషాల్లో పరిష్కరించేవారు. ఇందిరమ్మ రాజ్యం అంటే.. పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవడమా? బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు. ఈ పేదల తరఫున పోరాడేందుకు బీఆర్‌ఎస్ ఉంది. భూములు కొనడం.. అమ్మడమే.. రేవంత్‌రెడ్డికి తెలిసిన ఏకైక విద్య. ఫార్మాసిటీకి సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని గతంలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఫార్మాసిటీ భూములు తిరిగి ఎందుకు ఇవ్వలేదు?” అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

- **బహదూర్‌గూడ భూములపై కేటీఆర్ ప్రశ్న**
- **ప్రభుత్వ భూములైతే పోలీసుల పహారా ఎందుకు?**
- **బుల్లెట్ ట్రైన్‌తో రైతుల భూముల సేకరణ**
- **పేదల భూములు తీసుకుంటే ఊరుకునేది లేదు**
- **రైతుల తరఫున బీఆర్ఎస్ పోరాటం**
- **ఫార్మాసిటీ భూములు రైతులకు ఇవ్వాలని డిమాండ్**

# ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి: సుప్రీం కోర్టు



సీబీఎస్‌ఈ బోర్డు పరిధిలో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఏడాది 7, 8, 9వ తరగతి విద్యార్థులకు కల్పించినట్లుగానే ఈ విధానం నుంచి ఆరో తరగతికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఆదేశించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సూచించింది. సీబీఎస్‌ఈ త్రిభాషా విధానంలోని అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ చేసింది.
అకస్మాత్తుగా సీబీఎస్‌ఈ (జదీూజు) భాషా విధానం మార్చడంపై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే ఇతర భాషలు ఎంచుకున్న విద్యార్థులు మధ్యలో మరో భాషకు మారాలంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంపై పిటిషన్ దాఖలు చేసిన పాఠశాలలను సంప్రదించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

# సంపాదకీయం

## మంచి కథకు మర్మమేది?



నేటి యువ కథకులు చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కథా శిల్పం. అద్భుతమైన సామాజిక ఇతివృత్తం తీసుకున్నప్పటికీ, దానిని కళాఖండంగా మలచడంలో తరచుగా తడబడుతున్నారు. దీనికి మూల కారణం కథకు, కథనానికి మధ్య ఉన్న తాత్విక వ్యత్యాసాన్ని సరిగ్గా పట్టుకోలేకపోవడమే.

చాలామంది వర్ధమాన రచయితలు కథ, కథనం రెండూ ఒకటే అనుకుంటారు. కానీ సాహిత్య సిద్ధాంతాల ప్రకారం ఈ రెండింటికి మధ్య చాలా సూక్ష్మమైన, స్పష్టమైన వ్యత్యాసం ఉంది. ఆంగ్ల నవలా రచయిత, విమర్శకుడు ఇ.ఎమ్. ఫోర్స్టర్ తన గ్రంథం 'ాంజూవమ్ శీట్ ష్త్రవ చీశీజవశ్రీ'లో ఈ రెంటి గురించి ఒక మంచి నిర్వచనం ఇస్తాడు: 'రాజు చనిపోయాడు, ఆ తర్వాత రాణి చనిపోయింది' అనడంలో కేవలం కాలక్రమం మాత్రమే ఉంది. ఇది ఒకదాని తర్వాత ఒకటి జరిగిన సంఘటనల సమాహారం. దీనిని ఫోర్స్టర్ 'కథ' అంటాడు. 'రాజు చనిపోయాడు, ఆ వియోగాన్ని తట్టుకోలేక గుండె పగిలి రాణి చనిపోయింది' అన్నప్పుడు అక్కడ కార్య--కారణ సంబంధం ఉంది. ఫోర్స్టర్ దీనిని 'కథనం' అన్నాడు.

అనగా, కథ అనేది భౌతికంగా జరిగే సంఘటనల సమూహం అయితే, కథనం అనేది ఆ సంఘటనల వల్ల పాత్రల అంతరంగంలో వచ్చే భావోద్వేగ, మానసిక పరిణామాల క్రమం. కథలో పాఠకుడు 'తర్వాత ఏమవుతుంది?' అని ఆత్రపడితే, కథనంలో 'ఎందుకిలా జరిగింది? ఆ పాత్ర మానసిక స్థితి ఏమవుతుంది?' అని ఆలోచిస్తాడు. తెలుగు కథా సాహిత్యంలో ఈ శిల్పాన్ని అత్యద్భుతంగా ప్రదర్శించిన ఒక కథ పాలగుమ్మి పద్మరాజు 'గాలివాన'. ఒక రైలు ప్రయాణం, గాలివాన, ఒక పెద్దమనిషి ఒక బిచ్చగత్తెతో రాత్రి గడపడం, ఉదయానికి ఆమె చనిపోవడం అనేది కేవలం పైకి కనిపించే కథ. కానీ ఆ పెద్దమనిషి అహంకారమూ, హోదా పట్ల అతనికి ఉన్న గర్వమూ ప్రకృతి సృష్టించిన భీభత్సం ముందు ఎలా తుడిచిపెట్టుకు పోయాయి, ఒక అనామక బిచ్చగత్తె చావు అతనిలో ఎలాంటి తాత్విక శూన్యాన్ని సృష్టించిందీ అన్నది అసలు కథనం. ఆ పాత్రలోని మానసిక పతనమే ఈ కథను విశ్వస్థాయికి తీసుకు వెళ్లింది. రచయితలు కేవలం సంఘటనల మీద కాకుండా, ఆ సంఘటనలు పాత్రల మీద చూపే మానసిక ప్రభావం మీద కూడా దృష్టి పెట్టాలి.

కథ ప్రారంభం పాఠకుడిని కథలోకి లాగే అయస్కాంతం లాంటిది. పాత తరంలో వలె వాతావరణ వర్ణనలతో, పాత్రల పరిచయాలతో కథ మొదలుపెడితే చదివే ఓపిక ఆధునిక యంత్ర యుగంలో క్షణక్షణానికీ మారుతున్న సమాజంలోని పాఠకుడికి లేదు. అతడిని మొదటి వాక్యంలోనే ఉలిక్కిపడేలా చేయాలి. ఈ టెక్నిక్‌ను ప్రపంచ సాహిత్యంలో 'ఇన్ మీడియా రేస్' (×అ వీవఎఱు =వం) అంటారు. లాటిన్ భాషలో దీని అర్థం 'సంఘటనల మధ్యలో,' అని. పాత్రల గతాన్ని, వాతావరణాన్ని పేజీల కొద్దీ వర్ణించకుండా, నేరుగా సంఘర్షణ జరుగుతున్న ఒక ఉత్కంఠభరితమైన సన్నివేశంతో కథను మొదలుపెట్టి, నేపథ్యాన్ని నెమ్మదిగా ఫ్లాష్‌బ్యాక్‌ల ద్వారా కథనంలో ఇచ్చుకుంటూ పోవాలి. తెలుగులో ఈ శిల్పాన్ని సమర్థవంతంగా ప్రయోగించిన దిట్ట రాచకొండ విశ్వనాథశాస్త్రి. చట్టం, న్యాయస్థానాలు సామాన్యుడిని ఎలా వేధిస్తాయో చెప్పే ఆయన కథలు ఒక పెద్ద ఏక్షన్ దృశ్యంతోనో, తీవ్రమైన వాగ్వాదంతోనో పిడుగుపాటులా మొదలవుతాయి. కొడవటిగంటి కుటుంబరావు కథల ప్రారంభాలు కూడా పదునుగా ఉంటాయి. ఒక వస్తువు తాకట్టు పెట్టడం లాంటి మధ్యతరగతి జీవితాల్లోని ఆర్థిక ఇబ్బందులతోనో, లేక పోస్ట్‌మెన్ తెచ్చిన ఉత్తరం తేవడం తోనో మొదలవుతాయి. పాత్రల మామూలు దినచర్యను తలకిందులు చేసే ఈ ఉత్ప్రేరకం ఎంత బలంగా ఉంటే కథనం అంత వేగంగా పరిగెడుతుంది.

కథనంలో మానసిక సంఘర్షణను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన రచయితలలో చలం అగ్రగణ్యుడు. సామాజిక తిరుగుబాటుదారుడిగానే గాక, ఆధునిక తెలుగు కథకు మానసిక విశ్లేషణ అనే ఆయుధాన్ని అందించిన అద్భుతమైన కథా శిల్పి ఆయన. చలం కథల్లోని ప్లాట్ భౌతిక సంఘటనల చుట్టూ తిరగదు, ఆయన కథల్లో యుద్ధమంతా మనిషి మెదడులో, ముఖ్యంగా స్త్రీ అంతరంగంలో జరుగుతుంది. పితృస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసిన నకిలీ నైతికతకు, స్త్రీ సహజమైన శరీర, మానసిక అవసరాలకు మధ్య జరిగే ఘర్షణే ఆయన చాలా రచనల్లోని ప్లాట్. 'ఓ పువ్వు పూసింది' లాంటి కథల్లో ఉత్ప్రేరకం ఏమిటి? ఒక పల్లెటూరి వాతావరణంలో, తనలో మొగ్గతొడుగుతున్న యవ్వనాన్ని ఆ పాత్ర అర్థం చేసుకోవడం. ఇక్కడ పోరాటం అంతా సమాజం గీసిన గీతకు, ఆమెలో రగులుతున్న స్వేచ్ఛాకాంక్షకు మధ్యనే. కథనంలో మలుపులు భౌతికం కావు, మానసికం. వివాహ వ్యవస్థ వెనుక బానిసత్వాన్ని చలం అత్యంత పదునైన సంభాషణల ద్వారా ఆవిష్కరించారు. చలం రాసిన 'భార్య' కథలో కూడా పాత్రలు మాట్లాడుకునే మాటల్లో కన్నా, వాళ్ల మౌనంలో, వాళ్ల ప్రవర్తనలో దాగి ఉన్న సబ్‌టెక్స్ట్ బలంగా ఉంటుంది. భర్తకు భార్య మీద ఉన్నది ప్రేమా లేక యాజమాన్య హక్కా అన్న ప్రశ్నను పాఠకుడి ముందు విసురుతాడు చలం. కథనంలో విలన్ బయట ఎక్కడో కత్తులు పట్టుకుని ఉండడు, వ్యవస్థ రూపంలో, సాంప్రదాయం పేరుతో పాత్రల మనసుల్లోనే తిష్ట వేసుకుని ఉంటాడు. పాత్ర తనలోని భయాన్ని జయించి, ఆ అదృశ్య విలన్‌పై తిరుగుబాటు చేయడమే చలం కథాశిల్పపు పరాకాష్ఠ.

కథ ముందుకు సాగాలంటే సంభాషణలు కేవలం సమాచారాన్ని ఇచ్చేవిగా గాక, పాత్ర సామాజిక నేపథ్యాన్ని వెల్లడి చేసేవై ఉండాలి. సింగమనేని నారాయణ, మధురాంతకం రాజారాంల రాయలసీమ కథల్లోని పాత్రల భాష వాళ్ల మట్టి వాసనను మోసుకొస్తుంది. రాయలసీమ కరువు, రైతుల బతుకుపోరాటం వాళ్ల సంభాషణల్లోని వెటకారంలో కనిపిస్తుంది. వాళ్లు ఎదుటివాళ్లతో మాట్లాడుతున్నట్లే ఉంటూనే తమ ఖర్మను తాము తిట్టుకుంటారు. అలాగే కాళీపట్నం రామారావు కథ 'యజ్ఞం'లో అప్పలరాముడు మాట్లాడే మాటల్లో ఒక జీతగాడి నిస్సహాయత ఎంత ఉందో, గోపన్న మాటల్లో దొరల వ్యవస్థ మీద ఒక అగ్నిపర్వతం బద్దలయ్యే సూచన అంత బలంగా ఉంటుంది. సంభాషణల్లో ఎప్పుడూ ఒక వాగ్వాదం లేదా వైరుధ్యం ఉండాలి. ఇద్దరు పాత్రలు ఒకరితో ఒకరు ఎప్పుడూ ఏకీభవిస్తూనే ఉంటే అక్కడ నాటకీయత చనిపోతుంది.

అద్భుతమైన కథకుడు పాఠకుడి మెదడును శాసించగలడు. రచయిత సృష్టించే ప్రతి మలుపు, ప్రతి ఉత్కంఠ పాఠకుడి శరీరంలో కొన్ని రసాయన మార్పులను తీసుకురాగలదు. కథ ప్రారంభంలో సమస్య ఎదురవగానే పాఠకుడిలో పుట్టే ఆందోళన, పాత్ర కష్టాలు పడుతున్నప్పుడు పుట్టే సహానుభూతి, కథ చివర్లో సమస్య పరిష్కారమైనప్పుడు కలిగే తాత్విక ప్రశాంతత -- ఈ మూడింటిని బ్యాలెన్స్ చేయడమే గొప్ప రచయిత లక్షణం.

పాఠకుడు ఎక్కడ బోర్ ఫీల్ అవుతాడో రచయితకు తెలియాలి. ఉదాహరణకు, రచయిత కథలో పాత్రల బాధను చెప్పడానికి సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇస్తే పాఠకుడు విసుక్కుంటాడు. అదే ఆ పాత్ర నిశ్శబ్దంగా రాత్రి పూట ఎవరికీ కనపడకుండా కన్నీళ్లు తుడుచుకుంటున్న దృశ్యాన్ని ఒక వాక్యంలో చూపిస్తే, పాఠకుడు కదిలిపోతాడు. దీన్నే సిద్ధాంతపరంగా 'చూపించు, చెప్పొద్దు' అంటారు.

పాత్రకు ఒక బాహ్య లక్ష్యం ఉండొచ్చు. ఉదాహరణకు, ఒక అప్పు తీర్చడమో లేదా ఒక ఉద్యోగం సాధించడమో. కానీ కథనం ముగిసేసరికి, ఆ భౌతికమైన లక్ష్యం కంటే ముఖ్యమైన ఒక అంతర్గత అవసరాన్ని (ప్రేమ, ఆత్మగౌరవం లాంటివి) పాత్ర సాధించుకుంటుంది. ఇదే కథకు ఆత్మ.

ఔత్సాహిక సృజనకారులు, యువ రచయితలు ఈ నైపుణ్యాలను ఔపోసన పట్టాలి. కథ అనేది ఒక నిర్మాణ కళ. దానికి పునాదులు, గోడలు, అలంకరణ అన్నీ సరైన పాళ్లలో ఉండాలి. 'ఇన్ మీడియా రేస్' టెక్నిక్‌తో కథను వేగంగా ప్రారంభించి, బలమైన ప్రేరేపిత సంఘటనతో కథనాన్ని ఉరుకులు పెట్టించి, పాత్రల అంతర్గత, బాహ్య సంఘర్షణలతో ఉత్కంఠ రేపి, ఒక దార్శనికమైన ముగింపును ఇవ్వగలిగితే... ఆ కథ కాల పరీక్షను నిలిచి గెలుస్తుంది.

జీవితాన్ని ఎంత లోతుగా పరిశీలిస్తామో, కథా శిల్పం అంత పదును దేలుతుంది. సంఘటనల వెనుక ఉన్న కార్య కారణ సంబంధాలను విశ్లేషించే దృక్పథం, పాత్రల అంతరంగాన్ని ఆవిష్కరించే మనస్తత్వ విశ్లేషణ, పాఠకుడిని కట్టిపడేసే కథా వక్రరేఖ -- ఈ మూడూ సమపాళ్లలో కలిసినప్పుడు తెలుగు కథ ఖండాంతరాలు దాటి విశ్వసాహిత్య వేదిక మీద సగర్వంగా నిలబడుతుంది. రచయితలు కేవలం అక్షరాలను పేర్చే కార్మికులు కాదు, వారు సమాజపు అంతరంగాన్ని శోధించే దార్శనికులు!

## భూసమస్య పరిష్కారానికి రీసర్వే ఏకైక మార్గం

మొదటిపేజీ తరువాయి

వనపర్తిలో సోమవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ , హౌసింగ్ అంశాలపై సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్రంలో ధరణి చట్టం వలన ప్రజలకు కలిగిన అసౌర్యాలు,అవస్థలను రూపుమాపుతూ భూభారతి పోర్టల్ లో పేర్కొన్నవిధంగా భూధార్ కార్డులను అందించడమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం సర్వే కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.

భూ భారతి కింద 70 రెవెన్యూ గ్రామాలను తొలి దశలో సర్వేకు ఎంపిక చేయగా, రాష్ట్రంలో నక్షాలు అందుబాటులో లేని సుమారు 413 రెవెన్యూ గ్రామాలను కూడా దశలవారీగా సర్వే చేసే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.

భూ సర్వేను వేగవంతం చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను ప్రభుత్వం పెద్ద ఎత్తునసమకూర్చిందని మంత్రి తెలిపారు. తొలి దశలో కొనుగోలు చేసిన రోవర్లతో పాటు రెండో దశలోనూ అదనపు రోవర్లను సమకూర్చి, జిల్లాల వారీగా అవసరానికి అనుగుణంగా అందిస్తున్నామని చెప్పారు.

అలాగే వేలాది మంది సర్వేయర్లకు లైసెన్సులు మంజూరు చేసి క్షేత్రస్థాయిలో సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సర్వేయర్లు ఎలాంటి రాజకీయ ప్రచారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వాములై రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూర్చాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా సాగులో ఉన్నప్పటికీ సరైన టైటిల్ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల సమస్యలను కూడా గుర్తించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

సాదాబైనామాలు, భూ హద్దుల వివాదాలు, పాత రికార్డుల్లోని లోపాలు, అబాది ఆస్తుల వివరాలు వంటి గ్రామీణ ప్రాంత సమస్యలకు సమగ్ర సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రికార్డులు, మ్యాపులను ఆధునీకరించడం భూ భారతి లక్ష్యమన్నారు. గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, నివాస ప్రాంతాలు, అబాది ఆస్తులపై గతంలో విస్తీర్ణానికి సంబంధించిన స్పష్టమైన మ్యాపింగ్ లేకపోయిన సందర్భాలు ఉన్నాయని మంత్రి చెప్పారు. ఇకపై సర్వే ద్వారా ఆ ఆస్తి ఎన్ని గజాల్లో ఉంది, దాని హద్దులు ఎక్కడున్నాయి అనే వివరాలను మ్యాప్‌తో సహా రికార్డుల్లో పొందుపరుస్తామని తెలిపారు. భూ భారతి చట్టం అబాది, వ్యవసాయేతర భూములకు ప్రత్యేక రికార్డులు నిర్వహించడం, వాటి మూలలను జియో-కోఆర్డినేట్లతో మ్యాప్ చేయడం కోసం నిబంధనలు కలిగి ఉందని వివరించారు.

### ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకు తావులేదు

భూ సమస్యల పరిష్కారంతో పాటు పేదల సొంతింటి కలను సాకారం చేయడంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తొలి విడతలో మంజూరైన 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లలో ఇప్పటికే రెండు లక్షలకు పైగా ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా లక్ష్యబద్ధంగా పూర్తి చేస్తామని చెప్పారు. రెండో విడతలో నిర్మాణం ప్రారంభించే ఇళ్లలో గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పేదల ఇళ్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. "ఊరు గుడిసె లేని రాష్ట్రం" చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు.రెండో విడతలో అవకాశం రాని అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆర్థిక పరిస్థితులు ఎన్ని సవాళ్లు ఎదురైనా మూడో విడత, నాలుగో విడతల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

## రబీ జాతీయ వ్యవసాయ సదస్సులో తెలంగాణ ప్రగతి

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్, ఐఏఎస్; వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి; ఉద్యానవన శాఖ సంచాలకులు యాస్మిన్ భాష, ఐఏఎస్‌తో పాటు వ్యవసాయ, ఉద్యానవన శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు సదస్సులో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం స్వయంసమృద్ధి--పంటల వైవిధ్యీకరణ--ఉత్పత్తి వృద్ధి, సుస్థిర--వాతావరణ అనుకూల వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం--మౌలిక సదుపాయాలు--రిస్క్ నిర్వహణ అనే మూడు ప్రధాన ఇతివృత్తాలపై రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించింది.

### పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు ప్రోత్సాహం

రబీ 2026--27లో పప్పుధాన్యాల సాగును సుమారు లక్ష ఎకరాలకు విస్తరించే లక్ష్యంతో 29,009 క్వింటాళ్ల ధృవీకరించిన విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. శనగ సాగు విస్తీర్ణాన్ని 15 శాతం, పెసర, మినుము సాగును చెరో 5 శాతం పెంచేలా కార్యాచరణ రూపొందించారు. జాతీయ వంటనూనెల మిషన్--నూనెగింజల కింద రబీలో 20,490 హెక్టార్లలో సాగుకు 28,680 క్వింటాళ్ల విత్తనాలను విలువ గొలుసు క్లస్టర్ల ద్వారా పంపిణీ చేయనున్నారు. గత ఏడాది ఈ కార్యక్రమం ద్వారా 40,939 మంది రైతులు లబ్ధి పొందారు. రబీ 2026--27లో 78.73 లక్షల ఎకరాల సాగుకు 18.78 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, 20.30 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణలో తెలంగాణ అనుసరిస్తున్న చర్యలను కూడా సదస్సులో వివరించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు పీడీ చట్టాన్ని వినియోగించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చేపట్టిన చర్యలను ప్రస్తావించారు. సాథి పోర్టల్ అమలులో భాగంగా విత్తన సంచులకు క్యూఆర్ కోడ్ ట్యాగింగ్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

సహజ వ్యవసాయం,

వాతావరణ అనుకూలతకు ప్రాధాన్యం

సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా జాతీయ సహజ వ్యవసాయ మిషన్ కింద రాష్ట్రంలో 617 క్లస్టర్లలో 77,125 మంది రైతులు భాగస్వాములయ్యారని అధికారులు తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణను మరింత విస్తరించేందుకు 2026--27లో రూ.147.91 కోట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 15 నాటికి డీబీటీ పోర్టల్‌లో రాష్ట్రాన్ని చేర్చే ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అనుసంధానం కల్పించే దిశగా రాష్ట్రంలో 617 రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పీఓలు) ఏర్పాటయ్యాయని తెలిపారు. మద్దతు ధర సేకరణలో పీఏసీఎస్‌లతో సమానంగా ఎఫ్‌పీఓలకు అవకాశం కల్పిస్తూ జీవో ఆర్టీ నం.390 జారీ చేసినట్లు వివరించారు.

ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కింద నారాయణపేట, జోగులాంబ గద్వాల, జనగామ, నాగర్‌కర్నూల్ జిల్లాలు ఎంపికైనట్లు సదస్సు దృష్టికి తీసుకువచ్చారు.

### డిజిటల్ వ్యవసాయంలో కీలక పురోగతి

డిజిటల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో రాష్ట్రం సాధించిన పురోగతిని కూడా అధికారులు వివరించారు. రైతు రిజిస్ట్రీలో ఇప్పటివరకు 52.33 లక్షల రైతు ఐడీలు, అంటే 89 శాతం నమోదు పూర్తయిందని, 1.51 కోట్ల భూ కమతాలను రైతు రిజిస్ట్రీతో అనుసంధానించినట్లు తెలిపారు. మిగిలిన ప్రక్రియను 2026 డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఎరువుల సరఫరా, విక్రయాల పర్యవేక్షణలో పారదర్శకతను పెంచేందుకు రూపొందించిన ఫెర్టిలైజర్ సేల్స్ ఫ్రేమ్‌వర్క్ (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌ను సెప్టెంబర్ 2 నాటికి రాష్ట్రంలోని మొత్తం 32 జిల్లాల్లో అమలు చేసినట్లు తెలిపారు. గోవా తర్వాత దేశంలో పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను అమలు చేసిన రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని వివరించారు.

రబీ 2026--27 డిజిటల్ పంటల సర్వేను 10,460 గ్రామాల్లో చేపట్టి, 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### రైతులకు రుణ సౌకర్యం, కేంద్ర సహకారంపై దృష్టి

రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) సంతృప్తీకరణ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ కార్యక్రమాలు, డిజిటల్ వ్యవస్థలు, విత్తన భద్రత, సహజ వ్యవసాయం, పంటల వైవిధ్యీకరణ తదితర అంశాల్లో సాధించిన పురోగతిని కేంద్ర వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర రాష్ట్రాల ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వాన్ని కేంద్రం నుంచి కోరినట్లు అధికారులు వెల్లడించారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశామని, టాటా గ్రూప్స్ తో ఒప్పందం చేసుకుని ఏటీసీలో శిక్షణ అందిస్తున్నాం

వివరించారు. భవిష్యత్ లో బ్లూకాలర్ జాబ్స్ కు ఎక్కువ డిమాండ్ ఉంటుందని తెలిపారు. జపాన్, జర్మనీ, సౌత్ కొరియాలో అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అందుకే జర్మనీ, జపనీస్ భాషలను నేర్చుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చు అని రేవంత్ అన్నారు. గుజరాత్ సీఎం గా ఉన్నప్పుడు అభివృద్ధి విషయంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని గుర్తు చేశారు. కానీ ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధికి సహకరించడం లేదన్నారు.

రీజనల్ రింగ్ రోడ్డుకు టెండర్లు పిలిచే సమయానికి కేంద్రం అనుమతులను అడ్డుకుందన్నారు. ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు.. ఇది గుజరాత్ వర్సెస్ మొత్తం దేశం అన్నట్లుగా ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

ఉత్తర్ ప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మోదీ... నిధులు మాత్రం గుజరాత్ కు తరలించుకు వెళుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో జనాభాప్రాతిపదికన సీట్లు పెంచితే పెద్ద రాష్ట్రాలకు ఎక్కువ మేలు జరుగుతుంది. చిన్న రాష్ట్రాలు నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేం హరహర మహాదేవ్ అని అంటే బీజేపీకి నచ్చడంలేదని, వారు జై శ్రీరామ్ అనడానికే మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.

మేం పేదల వైపు ఉంటే బీజేపీ సంపన్నుల వైపు ఉందని తెలిపారు. పేదల ఓటు హక్కును తొలగించడానికే సర్ ను తీసుకొచ్చారు. బ్రిటిషర్స్ సైమన్ కమిషన్ తీసుకొచ్చినట్లుగా మోదీ ఎలక్షన్ కమిషన్ ను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. 2029 ఎన్నికల కోసం దేశంలో 13 కోట్ల ఓట్లు తొలగించారన్నారు. దేశంలో జనాభా తగ్గకుండా ఓట్లు మాత్రమే ఎలా తగ్గుతాయి? అని ప్రశ్నించారు. తనకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లు తొలగించాలని మోదీ ప్రయత్నిస్తున్నారని సీఎం అన్నారు. మొత్తం దేశంలో 20 కోట్ల ఓట్లు తొలగించాలని చూస్తున్నారని వివరించారు.

మొత్తం అధికారాలు ఢిల్లీలో ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కు ఇచ్చారని.. మరి బి ఎల్‌వ, బీఎల్వో లు లు, కలెక్టర్స్ ఎందుకు అని ప్రశ్నించారు. సైమన్ గో బ్యాక్ అని నినదించి దేశమంతా ఏకమైనట్లు.. సర్ గో బ్యాక్ అని నినదిస్తూ దేశమంతా ఏకం కావలసిన సమయం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి

సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బాలామాయదేవి, ఎంజేపీ సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు మల్లయ్య బట్టు, అలోక్ కుమార్, పద్మ, ఇందిరా, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం మాట్లాడుతూ, ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ నిధులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే (డీబీటీ పద్ధతి ద్వారా) జమ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటివరకు 1,30,000 మంది విద్యార్థులకు ?450 కోట్ల నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ ఛార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల ఖచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు.

### 60 కోట్లతో 'కాటమయ్య రక్షణ కవచాలు'

గీత కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించిన 'కాటమయ్య రక్షణ కవచాలు' పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు కాగా, ఇప్పటికే 40 వేల కిట్లను అందించినట్లు వివరించారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికి కూడా శిక్షణ పూర్తయ్యాక కాటమయ్య రక్షణ కవచం కిట్లు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ పథకం కోసం మొత్తం ?60 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

### నవంబర్‌లో 'రాజీవ్ యువ వికాసం'

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉన్నతి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అధికారులను సూచించారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద మొదటి, రెండవ విడతల (ఇన్‌స్టాల్‌మెంట్స్) రూపంలో 180 మంది విద్యార్థులకు ?18 కోట్ల 40 లక్షల నిధులను విడుదల చేశామని చెప్పారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

## భారత కోస్ట్‌గార్డ్ సాహసం.. సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం

మొదటిపేజీ తరువాయి

దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. అత్యవసర సాయం కోరుతూ భారత కోస్ట్‌గార్డ్‌ను సంప్రదించారు.

ఆన్‌లైన్‌లో చిన్నారుల అసభ్య కంటెంట్.. 15 వేల నంబర్లు బ్లాక్

స్పందించిన ఐసీజీ వెంటనే ఐసీజీఎస్ విశ్వాస్థ్ అనే నౌకను ఘటనా స్థలానికి పంపించింది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ప్రత్యేక బృందం.. క్లిష్టమైన పరిస్థితుల్లోనే ఆ నౌకలోకి ప్రవేశించింది. అధునాతన పరికరాలను ఉపయోగించి.. నీటిని తోడేయడంతోపాటు లీకేజీని అరికట్టింది. ఇతర నష్టనివారణ చర్యలూ తీసుకుంది. దీంతో ఆ నౌక మునిగిపోయే ప్రమాదం నుంచి బయటపడింది. ముందుజాగ్రత్త చర్యగా మరో రెండు నౌకలను, గగనతల నిఘా కోసం భువనేశ్వర్ నుంచి డోర్నియర్ విమానాన్ని కూడా ఐసీజీ రంగంలోకి దించింది.

అనంతరం పారాదీప్ పోర్ట్ అథారిటీకి చెందిన డాల్ఫిన్ అనే టగ్ బోట్.. ఆ నౌకను పారాదీప్ తీరానికి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఇంజిన్‌కు మరమ్మతులు జరుగుతున్నాయి. తొలుత ఘటనాస్థలంలో స్వల్ప పామాయిల్ పొర కనిపించినప్పటికీ.. సోమవారం నాటికి పూర్తిగా తొలగిపోయినట్లు గుర్తించామని ఐజీసీ అధికారులు తెలిపారు.

## పొంగులేటి ఆస్తులపై విచారణ చేపట్టాలి.. ఈడీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్: తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆస్తులపై ఈడీ విచారణ చేపట్టాలంటూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. గతంలో ఈడీ సోదాలు చేసి కూడా ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. కార్యాలయంలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకొన్నారు. ఈడీ కార్యాలయం గేట్ వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. గేటు ముందే కూర్చొని నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు.

# వేములవాడ అర్బన్ నంది కమాన్ వద్ద సీఎం రేవంత్, మంత్రులు, విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

**- ముంపు నిర్వాసితులకు రూ. 31.75 కోట్ల పరిహారం విడుదల: కాంగ్రెస్ నేతలు**
**- ప్యాక్స్ చైర్మన్ పిల్లి కనకయ్య, అధ్యక్షులు వంగ పర్శరాము గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**
**- గత బీఆర్ఎస్ పాలనలో దగా.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముంపు ప్రజలకు న్యాయం**
**- ముంపు గ్రామాల యువత ఖాతాల్లో రూ. 10.25 కోట్లు జమ: కనకయ్య, పర్శరాములు గౌడ్**
**- విప్ ఆది శ్రీనివాస్ కృషి ఫలితమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధుల విడుదల**
**- 10,600 నిర్వాసిత కుటుంబాలకు రూ. 234.80 కోట్ల పంపిణీకి ప్రభుత్వం కసరత్తు**

వేములవాడ / సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)

ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏళ్ల తరబడిగా నలిగిపోతున్న బాధితులకు తగిన న్యాయం చేస్తుందని ప్యాక్స్ చైర్మన్ పిల్లి కనకయ్య మరియు వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగ పర్శరాములు గౌడ్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ముంపు గ్రామాల యువతీయువకులకు ప్యాకేజీతో పాటు సంకేపల్లి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న 45 ఇళ్లకు పరిహారం మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు నంది కమాన్ వద్ద శ్రీ క్షీరాభిషేకం నిర్వహించారు.ముందుగా ప్యాక్స్ చైర్మన్ పిల్లి కనకయ్య, వంగ పర్శరాము మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి దగా చేసిందని ఆరోపించారు. పదేళ్ల పాటు నిర్వాసితుల కష్టాలను పట్టించుకోకుండా కాలయాపన చేశారని విమర్శించారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ముంపు బాధితుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నిరంతరం శ్రమించి, నిర్వాసితుల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపారని కొనియాడారు. నిర్వాసితుల పక్షాన నిలబడి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ముంపు గ్రామాల ప్రజలంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు. నిర్వాసితుల సహాయ పునరావాసం (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ కింద యువతీయువకులకు ఇవ్వాల్సిన మొత్తంతో కలిపి సుమారు రూ. 10.25 కోట్లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తోందని వెల్లడించారు. దీనితో పాటు ఇళ్లు, భూములు, దేవాలయాల నష్టపరిహారానికి సంబంధించి రూ. 14.50 కోట్లను కలెక్టర్ ఖాతాలో జమ చేయడం చరిత్రాత్మక నిర్ణయమన్నారు. మరో రూ. 7 కోట్ల విలువైన పరిహారపు చెక్కులు కూడా



సిద్ధమవుతున్నాయని, త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేస్తామని తెలిపారు. గతంలో మంజూరైన రూ. 234.80 కోట్ల నిధులను 10,600 నిర్వాసిత కుటుంబాలకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేసే అంశాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సమావేశంలో కూలంకషంగా చర్చించారని గుర్తుచేశారు. అతి త్వరలోనే ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం నుంచి మరిన్ని శుభవార్తలు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముంపు బాధితులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, జిల్లా, మండల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముంపు గ్రామాల ఐక్యవేదిక ప్రతినిధులు, నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం:
# మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**- పిఎసిఎస్ నూతన పాలకవర్గానికి సన్మానం.. పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**
**- రైతులకు సకాలంలో ఎరువులు, రుణాలు అందించాలి: వేములవాడ పిఎసిఎస్ సమావేశంలో పుల్కం రాజు**

వేములవాడ / సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)

రైతుల సంక్షేమం మరియు ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్) పనిచేయాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నూతనంగా ఏర్పడిన పిఎసిఎస్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుల్కం రాజు మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతాంగానికి కొండంత అండగా నిలిచారని కొనియాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో సహకార సంఘాలు బలోపేతమవుతున్నాయని తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు, ఎరువులు అందిస్తూ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉందన్నారు. సంఘం పరిధిలోని 22 గ్రామాల రైతులకు ఏ సమస్య వచ్చినా పాలకవర్గ సభ్యులు ముందుండి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుందర్ రెడ్డి,



మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండ రాజశేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రూరల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్, పిఎసిఎస్ కార్యదర్శి, అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ అర్బన్‌లో ప్రజావాణి..
# పెన్షన్ కోసం ఒక్కటే దరఖాస్తు!

**- ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో బింగి కీర్తన**
**- అర్జీల స్వీకరణ వేగవంతం.. సమస్యల పరిష్కారానికి ప్రజావాణి: ఎంపీడీవో**

వేములవాడ / సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)

వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) బింగి కీర్తన అధ్యక్షత వహించి అర్జీలను స్వీకరించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అధికారులకు వినతులు స్వీకరించేందుకు ఈ సమావేశం జరిపారు. అయితే ఈ వారం నిర్వహించిన




ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి తక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చాయి. కార్యక్రమ వ్యవధి ముగిసే సమయానికి పెన్షన్‌కు సంబంధించి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు మాత్రమే అందగా, ఇతర శాఖలకు చెందిన ఫిర్యాదులేవీ నమోదు కాలేదని కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బింగి కీర్తన మాట్లాడుతూ... మండలంలో ఉన్న ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని చెప్పారు. ప్రజలు తమకున్న భూసంబంధిత, పెన్షన్, తాగునీరు, డ్రైనేజీ లేదా ఇతర వ్యక్తిగత, ప్రజా సమస్యలపై అధికారులను నేరుగా కలసి వినతిపత్రాలు సమర్పించవచ్చని సూచించారు. అందిన ప్రతి దరఖాస్తునూ పరిశీలించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వేగంగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. మండల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం - ఉజ్వల భవిష్యత్తు

**- తూమ్ మధు, కౌన్సిలర్**



వేములవాడ / సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)

ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో ప్రధానోపాధ్యాయుడు వికృర్తి లక్ష్మీనారాయణ స్వంత ఖర్చులతో విద్యార్థులకు టై,ఐడి కార్డ్స్ , బెల్టులను తెప్పించి, కౌన్సిలర్ తో మధు గారిచే విద్యార్థులకు వితరణ చేయనైనది. ఈ సందర్భంగా కౌన్సిలర్ తూమ్ మధు మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వికృర్తి లక్ష్మీనారాయణ టై, ఐడి కార్డ్స్, బెల్టులను వితరణ చేయడం ప్రశంసనీయమని, చదువు ద్వారా లోకజ్ఞానం, విచక్షణా జ్ఞానం పెరుగుతాయని, నాణ్యమైన విద్య మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిస్తుందని, విద్య మనిషికి ఆత్మవిశ్వాసాన్ని, మంచి ప్రవర్తనను నేర్పుతుందని, కుటుంబంలో ఆర్థిక భద్రత ఏర్పడి, పేదరికం తొలగిపోవడానికి చదువే మొదటి మెట్టు అని, చదువుకున్న వారితోనే సమాజంలో సమానత్వం, శాంతి మరియు దేశ అభివృద్ధి సాధ్యమవుతాయని, ఉజ్వల భవిష్యత్తు కోసం విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, చదువులో రాణించి తమ ఉజ్వల భవిష్యత్తు కోసం ఉన్నతంగా ఎదగాలని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వికృర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, నాయకుడు భాస్కర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# టెక్స్టైల్ కార్పొరేషన్ పదవి పద్మశాలీలకే ఇవ్వాలి

**- ప్రభుత్వానికి పద్మశాలి యువజన సంఘం విజ్ఞప్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 28 ప్రజాదివాస్



తెలంగాణ పవర్‌లూమ్ అండ్ టెక్స్టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పదవిని పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన అర్హత, అనుభవం ఉన్న వ్యక్తికే కేటాయించాలని పద్మశాలి యువజన సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు సబ్బని హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.సిరిసిల్ల ప్రాంతంలో చేనేత, పవర్‌లూమ్ మరియు వస్త్ర పరిశ్రమల అభివృద్ధిలో పద్మశాలి సమాజం చారిత్రకంగా కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు. పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై ప్రత్యక్ష అవగాహన, కార్మికులు మరియు వృత్తిదారుల ఇబ్బందులపై అనుభవం ఉన్న ప్రతినిధికి కార్పొరేషన్ బాధ్యతలు అప్పగిస్తే రంగం మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.పవర్‌లూమ్, నేత కార్మికులు మరియు చిన్న పరిశ్రమల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవడం, వస్త్ర పరిశ్రమకు మార్కెట్ అవకాశాల విస్తరణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సంఘం కోరింది.ఈ కార్యక్రమంలో గోరిట్యాల నవీన్, ఒగ్గు అరవింద్, మార నరేష్, చిప్ప సర్వేశ్వర్, కొండ సాయి, మచ్చ ఉదయ్, గౌడ సాత్విక్, బింగ్ పండు, పాము కార్తీక్, ఆదీపు సూర్య తదితరులు పాల్గొన్నారు.
పద్మశాలి యువజన సంఘం సిరిసిల్ల.

# గురుకుల పాఠశాలలో హెల్త్ క్యాంపు

ముస్తాబాద్/ సెప్టెంబర్ 28 ప్రజా దివాస్




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆర్.బి.ఎస్.కె టీమ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ క్యాంప్‌లో విద్యార్థులను డాక్టర్ అరుణ పరీక్షించి అవసరమైన చికిత్స అందించారు.విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండడానికి, మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉండడానికి మంచి అలవాట్లు ఏర్పరచుకోవాలని మరియు మంచి అలవాట్లు ఉన్న వ్యక్తులతో స్నేహం చేయాలని సూచించడం జరిగింది. అదేవిధంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు చెప్పిన మాటలు వింటూ వారికి గౌరవం ఇవ్వాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్,డా. అరుణ మెడికల్ ఆఫీసర్, ఇతర ఆర్ బి ఎస్ కే ఆరోగ్య సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# వినికిడి లోపం ఉన్నవారి హక్కుల పరిరక్షణకు సమాజం కృషి చేయాలి

- ప్రపంచ చెవిటివారి దినోత్సవం సందర్భంగా భవిత కేంద్రంలో అవగాహన కార్యక్రమం పండ్లు, బిస్కెట్ల పంపిణీ




తంగళ్లపల్లి మండలం / సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)

వినికిడి లోపం ఉన్న వ్యక్తుల హక్కులు, గౌరవం, సమాన అవకాశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్యానెల్ న్యాయవాది ఆకుల సుష్మ పేర్కొన్నారు.ప్రపంచ చెవిటివారి దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి. నీరజ ఆదేశాల మేరకు, సీనియర్ సివిల్ జడ్జి/డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. లక్ష్మణాచారి సమన్వయంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకుల సుష్మ మాట్లాడుతూ వినికిడి లోపం అనేది వ్యక్తి ప్రతిభకు అడ్డంకి కాదని, సరైన సహకారం, విద్య, సాంకేతిక పరిజ్ఞానం, సమాన అవకాశాలు కల్పిస్తే వారు అన్ని రంగాల్లో విజయవంతంగా రాణించగలరని అన్నారు. వినికిడి లోపం ఉన్న పిల్లలకు చిన్న వయస్సు నుంచే విద్యా, వైద్య, పునరావాస సేవలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు పిల్లలలో వినికిడి సమస్యలను గుర్తించిన వెంటనే నిపుణులను సంప్రదించి అవసరమైన పరీక్షలు, చికిత్స, సహాయక పరికరాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున భవిత కేంద్రంలోని చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో న్యాయవాదులు మనీషా, ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, భవిత కేంద్రం ఇంచార్జి బి. పద్మ, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ.

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 28 ప్రజాదివాస్





జిల్లాలో ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీవీఐపీ భద్రత, బందోబస్తు విధులు, సభా ప్రాంగణం భద్రత, హెలిప్యాడ్ భద్రత, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ బందోబస్తు , వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ క్లియరెన్స్, ప్రజల రాకపోకల నియంత్రణ,అత్యవసర పరిస్థితుల నిర్వహణ, పోలీస్ సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి ప్రాంతంలో భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారు ఆదేశించారు.వివిధ జిల్లాల నుండి బందోబస్తుకి వచ్చే అధికారులు,సిబ్బందిని సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలన్నారు.ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్‌లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, రూట్ క్లియరెన్స్‌ను పకడ్బందీగా చేపట్టాలని,సభా ప్రాంగణంలో ప్రవేశించే వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచి, అవసరమైన చోట మెటల్ డిటెక్టర్లు మరియు ఇతర భద్రతా తనిఖీలు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలతో పాటు ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# 9వ ప్యాకేజీ పనులు తక్షణమే పూర్తి చేయాలి....

- మద్దిమల్ల రాయిని చెరువుకు సాగునీరు అందించాలి
- రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో స్పందించాలి
- బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి





వీర్నపల్లి సెప్టెంబర్ 28 ప్రజాతివాస్

వీర్నపల్లి మండలం ఉమ్మడి మద్దిమల్ల గ్రామంలో 9వ ప్యాకేజీ పనులు పూర్తికాక రాయిని చెరువు ఎండిపోయి, పంట పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి అన్నారు.రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి నాయకత్వంలో మద్దిమల్ల గ్రామం నుంచి వీర్నపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు రైతు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం రైతుల సమస్యలపై తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ పాదయాత్రకు బీజేపీ తెలంగాణ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవాపురం లక్ష్మీ నరసయ్య బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి గంగాడి మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.రాయిని చెరువు ఎండిపోతుంటే కాళేశ్వరం గొప్పలు ఎందుకు?ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులకు సాగునీరు అందుతుందని గొప్పలు చెప్పుకున్న గత పాలకులు, మద్దిమల్లలో ఎండిపోయిన రాయిని చెరువును, ఎండిపోతున్న పంట పొలాలను ఒక్కసారి పరిశీలించాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతుల పొలాలకు నీరు అందించడమే లక్ష్యమైతే, రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులకు సాగునీరు ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు.మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ గారు ఒక్కసారి మద్దిమల్లకు వచ్చి ఎండిపోయిన రాయిని చెరువును, సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులను చూడాలని గోపి డిమాండ్ చేశారు.మల్కపేట రిజర్వాయర్ నుంచి రాయిని చెరువుకు రావాల్సిన పైప్‌లైన్ పనులు కంచర్ల అటవీ ప్రాంతంలో ఎందుకు నిలిచిపోయాయినీ, గత ప్రభుత్వ హయాంలోనే ఈ పనులను ఎందుకు పూర్తి చేయలేదనీ ప్రశ్నించారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమాధానం చెప్పాలి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా రెడ్డబోయిన గోపి తీవ్రంగా ప్రశ్నించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఎల్లారెడ్డిపేట పర్యటనలో 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీ ఏమైందని, 9వ ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని కాంగ్రెస్ చెబుతోంది.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నా ఎందుకు చేయడం లేదు? రైతుకు మాత్రం నీళు ఎక్కడ? అని గోపి నిలదీశారు.రైతులకు కావాల్సింది రాజకీయ విమర్శలు కాదని, పొలాల్లో నీరు, చెరువుల్లో నీరు, పంటలకు భరోసా అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి బీజేపీ తెలంగాణ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవాపురం లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ, రైతుల సాగునీటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రైతు పంట పండించాలంటే ముందుగా నీరు కావాలి. సాగునీటి కోసం రైతులు రోడ్లపైకి వచ్చి పాదయాత్ర చేయాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేసి మద్దిమల్ల రాయిని చెరువుకు సాగునీరు అందించే విషయంలో ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకూడదని స్పష్టం చేశారు.రైతుల సమస్యలపై బీజేపీ కేవలం ప్రకటనలకే పరిమితం కాదని, అవసరమైతే రైతులను సమీకరించి మరింత పెద్ద ఉద్యమాన్ని చేపడుతుందని లక్ష్మీ నరసయ్య హెచ్చరించారు.రైతుల పక్షాన బీజేపీ కిసాన్ మోర్చా నిరంతరం పోరాడుతుందని, రైతు పొలంలో నీరు వచ్చే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.హామీలు ఇచ్చి మరిచిపోతే రైతులు క్షమించరనీ బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి గంగాడి మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం సరికాదన్నారు.9వ ప్యాకేజీ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిసినా, పనులు సంవత్సరాలుగా ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యను ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వంపై నెట్టివేసి తప్పించుకోలేదని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలి. కాంగ్రెస్ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వమే నిలబెట్టుకోవాలి. రైతుకు రాజకీయాలు అవసరం లేదు.. సాగునీరు కావాలి.” అని గంగాడి మోహన్ రెడ్డి అన్నారు.రైతుల న్యాయమైన డిమాండ్ల కోసం బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకత్వం నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు కిరణ్ నాయక్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాబీర్, ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ, బిజెపి వీర్నపల్లి మండల అధ్యక్షులు లకుపతి నాయక్, రాష్ట్ర, జిల్లా పదాధికారులు వివిధ మండలాల అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీఐ దరఖాస్తుకు 15 నెలలైనా సమాధానం ఏదీ.?

- ప్రైవేట్ పాఠశాలల వివరాలు కోరిన
- దరఖాస్తుదారుడికి తప్పని నిరీక్షణ...!
- డీఈవో కార్యాలయ తీరుపై ఫిర్యాదుదారుడి అసంతృప్తి.
- ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన దేవేందర్.
- ఆర్టీఐ ఫిర్యాదు పై అలసత్వం ఎందుకు



ముస్తాబాద్/ సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

సమాచారం కోరేందుకు ఉన్న సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నా.. సమాధానం మాత్రం అందని పరిస్థితి నెలకొందని దరఖాస్తుదారుడు అబ్రమేని దేవేందర్ ఆరోపించారు. ముస్తాబాద్ మండలానికి చెందిన అబ్రమేని దేవేందర్ ప్రైవేట్ పాఠశాలకు సంబంధించిన వివరాల కోసం దరఖాస్తు చేసి సుమారు 15 నెలలు గడిచినా పూర్తి సమాచారం అందలేదని దరఖాస్తుదారుడు ఆరోపిస్తున్నారు. మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాల భవనం నిబంధనలకు అనుగుణంగా నిర్మించారా...? గ్రామపంచాయతీకి సమర్పించిన మ్యాప్ ప్రకారమే నిర్మాణం జరిగిందా.? తదితర వివరాలను ఆయన కోరినట్లు తెలిపారు.దీంతో పాటు పాఠశాల యాజమాన్యం విద్యాశాఖకు సమర్పించిన నిర్మాణ పత్రాలు, ప్లే గ్రౌండ్, ల్యాబ్, లైబ్రరీ, ఫైర్ సేఫ్టీ, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందికి సంబంధించిన వివరాలను కూడా ఆర్టీఐ ద్వారా అడిగినట్లు పేర్కొన్నారు.దరఖాస్తు ఇచ్చినా.సమాచారం మాత్రం లేదు ఆర్టీఐ దరఖాస్తు స్వీకరించినప్పటికీ ఇప్పటివరకు కోరిన పూర్తి సమాచారం ఇవ్వలేదని దేవేందర్ చెబుతున్నారు. చట్టం నిర్దేశించిన సమయంలో సమాచారం అందాల్సి ఉండగా, నెలలు గడుస్తున్నా స్పందన లేకపోవడంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ప్రజావాణిలో ఫిర్యాదు సమాచారం కోసం పలుమార్లు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో దేవేందర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తన దరఖాస్తును ఎందుకు పెండింగ్‌లో ఉంచారో విచారణ జరిపి, కోరిన సమాచారాన్ని వెంటనే అందించాలని అధికారులను కోరారు.ఇదే సమయంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారంటూ అధికారులపై ఆయన ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.ఆర్టీఐకి 30 రోజులు.. ఇక్కడ 15 నెలలు ఎందుకు ?సమాచార హక్కు చట్టం కింద సాధారణంగా నిర్ణీత గడువులో సమాచారం అందించాల్సి ఉండగా, ఒక దరఖాస్తుకు 15 నెలలుగా సమాధానం ఎందుకు రాలేదన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. దరఖాస్తు ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉంది? సమాచారం ఇవ్వడంలో జాప్యానికి కారణం ఏమిటి? బాధ్యులు ఎవరు? అనే అంశాలపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఆర్టీఐ దరఖాస్తుపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించడంతో పాటు నిబంధనల ప్రకారం సమాచారం అందించాలని ఫిర్యాదుదారుడు కోరుతున్నారు.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక

29-09-2026

# చలో సిరిసిల్ల.. సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధం..

-కామారెడ్డి నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలిరావాలి:

-కాంగ్రెస్ నాయకుల పిలుపు



సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

చలో సిరిసిల్ల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు సర్వం సిద్ధం చేస్తున్నాయి. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు సోమవారం మాచారెడ్డి మండల కేంద్రంలోని షబ్బీర్ అలీ ఫంక్షన్ హాల్లో భారీ జన సమీకరణ సన్నాహక సమావేశం నిర్వహించారు.సమావేశానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ ఎంపీపీ నర్సింగరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో సిరిసిల్లలో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలను సమీకరించి సభను విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు కోరారు.ఈ సమావేశంలో మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నౌసీ లాల్ నాయక్, మద్ది చంద్రకాంత్ రెడ్డి, భూమని బాలరాజ్, పండ్ల రాజు, ఐరేని సందీప్, గంప ప్రసాద్, రామ్మోహన్, రాజా గౌడ్, గణేష్ నాయక్, సంతోష్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, అస్మత్, ఖదీర్, డేవిడ్, అనిల్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి భారీగా ప్రజలను తరలించాలని సమావేశంలో నిర్ణయించారు.

# సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి: వేములవాడ రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్

- అర్జీలపై నిర్లక్ష్యం వద్దు.. వారం రోజుల్లోనే పరిష్కరిస్తాం: ఎంపీడీవో
- ఇందిరమ్మ ఇళ్లు, భూ సమస్యలపై నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చు: రూరల్ ఎంపీడీవో
- వేములవాడ రూరల్ మండల పరిషత్‌లో ప్రజావాణి.. అర్జీలు స్వీకరించిన ఎంపీడీవో
- ప్రజావాణికి స్పందన.. వేములవాడ రూరల్‌లో నాలుగు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల రాక

వేములవాడ / సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)



ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతోనే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేములవాడ రూరల్ ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతీ దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. బాధితులకు ఊరటనిస్తూ సాధ్యమైనంత వరకు వినతులు అందిన రోజే, లేదంటే గరిష్ఠంగా వారం రోజుల్లోగా సమస్యలకు పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ విధంగా త్వరితగతిన తమ సమస్యలు పరిష్కారమవుతుండటంతో మండల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు తమకు ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, భూ వివాదాలు, విద్య, వైద్యం లేదా ఇతర ఏ సమస్యలైనా సరే ఎలాంటి సందేహం లేకుండా నిర్భయంగా ప్రజావాణికి వచ్చి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికై మండల స్థాయి అధికారులంతా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించి నాలుగు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో వెల్లడించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొత్త బార్ మంజూరుకు దరఖాస్తుల ఆహ్వానం

- ఏ .శ్రీనివాస్ రెడ్డి డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ఁడ ఎక్సైజ్ ఆఫీసర్

సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

కొత్తగూడెం :జిల్లాలోని ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అశ్వారావుపేట పరిధిలోని అశ్వారావుపేట మున్సిపాలిటీ నందు నూతన బార్ (01) ఏర్పాటు చేయటానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ఆసక్తి గల దరఖాస్తుదారులు 21 సం.లు నిండిన ఎవరైనా క్రింది పేర్కొన్న పత్రాలతో పాటు దరఖాస్తును సమర్పించడం ద్వారా ఎంపిక ప్రక్రియలో పాల్గొనవచ్చు.అవసరమైన పత్రాలు(అ) నిర్దేశిత ఫార్మాట్ లో ఫారం-1 (ఎ) లో దరఖాస్తు.(అఅ) ప్రతి దరఖాస్తుకు తిరిగి చెల్లించబడని రుసుముగా రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు మాత్రమే)కోసం డీడీ/చలాన్(అఅఅ) మూడు (3) రంగు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను అతికించాలి.(అఖ) ఆధార్ కార్డు యొక్క స్వీయ ధృవీకరించిన కాపీ (లేదా) పాన్ కార్డు యొక్క స్వీయ ధృవీకరించిన కాపీ.దరఖాస్తుల స్వీకరణ తేదీ: 28 సెప్టెంబర్ నుండి 12 అక్టోబర్ 2026 సాయంత్రం 05.00 గం.ల వరకు స్వీకరించబడును.దరఖాస్తు చేయాలనుకునే వారు, షెడ్యూల్ ప్రకారం చివరి తేదీ సమయానికి ముందుగా, స్వయంగా లేదా అధికృత వ్యక్తి ద్వారా సంబంధిత జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం లేదా సంబంధిత ప్రోహిబిషన్ ఁ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, ఖమ్మం లేదా ప్రోహిబిషన్ ఁ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం,హైదరాబాద్ నందు ఎక్కడైనా దరఖాస్తును సమర్పించవచ్చు. అన్ని పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 వరకు దరఖాస్తును సమర్పించవచ్చు.బార్ యొక్క దరఖాస్తులను డ్రా పద్ధతిలో ది: 16



అక్టోబర్ 2026 ఉదయం 11.00 గం.లకు జిల్లా కలెక్టర్ సమక్షంలో ఒకరిని ఎంపిక చేయబడును.మీకు ఎటువంటి సమాచారం కావలసిన యెడల ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ అశ్వారావుపేట నందు సంప్రదించగలరని ఏ .శ్రీనివాస్ రెడ్డి డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ఁడ ఎక్సైజ్ ఆఫీసర్

15

# పాము కాటుకు పాలిచ్చే ఆవు మృతి....

- పేద రైతు ను ప్రభుత్వం ఆదుకోవాలి
- సర్పంచ్ రమేష్ నాయక్

వీర్నపల్లి సెప్టెంబర్ 28 ప్రజా దివాస్



భావుసింగ్ నాయక్ తండా:తండాకు చెందిన రైతు బట్టు సంతోష్‌కు చెందిన ఒక ఆవు పాము కాటుకు గురై మరణించింది. ఈ ఘటన స్థానికంగా విషాదం నింపింది.బాధిత రైతు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బట్టు సంతోష్ తన ఆవును రోజువారీలాగే మేత కోసం పొలంలో వదిలాడు. పొలంలో మేత మేస్తున్న క్రమంలో పొదల్లో ఉన్న ఒక విషపూరితమైన పాము ఆవును కరిచింది. పాము కాటు వేసిన కొద్దిసేపటికే విషం శరీరం అంతటా ప్రాకడంతో ఆవు అక్కడికక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయింది.తమ జీవనాధారమైన ఆవు అకస్మాత్తుగా మరణించడంతో రైతు బట్టు సంతోష్ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. సుమారు 40000 వేల రూపాయల విలువ చేసే ఆవు చనిపోవడంతో తమకు భారీ నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని సర్పంచ్ రమేష్ అన్నారు.

# రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి రేవంత్ రాథోడ్

సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని రేవంత్ రాథోడ్ కోరారు. 2018లో గ్రామపంచాయతీల పునర్విభజన సమయంలో ఎలాంటి గ్రామసభ, ప్రజాభిప్రాయం,స్థానిక తీర్మానం లేకుండానే సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పోచమ్మ తండా గ్రామపంచాయతీలో రెఖ్యా నాయక్ తండాను కలిపారని తెలిపారు.పరిపాలనా కేంద్రం దూరంగా ఉండటంతో తండా ప్రజలు ప్రభుత్వ సేవలు పొందడం, అభివృద్ధి పనులు మంజూరు చేయించుకోవడం,మౌలిక సదుపాయాలు సాధించుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఈ పరిస్థితి వల్ల తండా అభివృద్ధి సంవత్సరాలుగా ఆశించిన స్థాయిలో జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.2018 నుంచి రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని నిరంతరం పోరాడుతూ, అనేకసార్లు అధికారులకు వినతిపత్రాలు, రిప్రజెంటేషన్లు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని రేవంత్ రాథోడ్ తెలిపారు.అదేవిధంగా, ఆర్.టి.ఐ చట్టం ద్వారా అధికారిక సమాచారాన్ని సేకరించగా, రెఖ్యా నాయక్ తండాకు సంబంధించిన నిధులు 2018 తర్వాత కూడా వంజరపల్లి గ్రామపంచాయతీలో జమ/సర్దుబాటు అవుతున్నట్లు వివరాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.2018 తర్వాత రెఖ్యా నాయక్ తండా పోచమ్మ తండా గ్రామపంచాయతీలో ఉన్నప్పటికీ నిధుల లెక్కలు వంజరపల్లి గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అంశంపై 2018 నుంచి ఇప్పటివరకు నిధులపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించి, తండాకు అర్హత కలిగిన నిధులను తండా అభివృద్ధికే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రెఖ్యా నాయక్ తండా ప్రజల సమస్యను కేవలం పరిపాలనా సమస్యగా కాకుండా దీర్ఘకాలంగా అభివృద్ధికి దూరమైన ఒక తండా ప్రజల హక్కులు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యగా ప్రభుత్వం పరిగణించాలని రేవంత్ రాథోడ్ కోరారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి




రెఖ్యా నాయక్ తండాను ప్రత్యేక నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడంతో పాటు, 2018 నుంచి తండాకు సంబంధించిన నిధులపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యకు తగిన పరిష్కారం లభించని పక్షంలో,తదుపరి చట్టబద్ధమైన మార్గాల్లో సంబంధిత జాతీయ స్థాయి మానవ హక్కుల సంస్థలు, ముఖ్యంగా జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తానని రేవంత్ రాథోడ్ స్పష్టం చేశారు.

# ఉపాధి హామీపనులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం...సర్పంచ్ జ్యోత్స్న

వీర్నపల్లి సెప్టెంబర్ 28 ప్రజా దివాస్



వీర్నపల్లి మండలకేంద్రంలో గ్రామపంచాయితీ కార్యాలయంలోస్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు గ్రామసభలో ఉపాధిహామీ నూతన పనులను గుర్తించడం జరిగింది, కార్యాలయం ముందు గ్రామ చిత్రపటాన్ని వేసి ఉపాధి హామీ పనులు చేసిన ప్రాంతాలను గ్రామస్తులకి తెలియజేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామస్తులు వివిధ రకాల పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పనుల ద్వారా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు కూలీలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీహరి ఉపసర్పంచ్ జక్కుల నరేష్ వార్డు సంజీవ్,పద్మయ్య,సురేష్ గోరె మీయా సభ్యులు, టి ఏ గంగాధర్ ఎఫ్ ఏ రాజు లు గ్రామస్తులు పాల్గొన్నారు....

# సింగీతం గ్రామంలో సి యం ఆర్ యఫ్ చెక్కుల పంపిణీ

సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ దామోదర రాజనరసింహ సార్ గారి ఆదేశాల మేరకు రఫీక్ మరియు తలారి మోహన్ లకు 72,500 రూపాయల విలువగల చెక్కులను అందజేయడం జరిగింది రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్ రాయికోడ్ గ్రామ మాజీ సర్పంచ్ కేదార్ నాథ్ పటేల్ శ్రీ వీరభద్రేశ్వర టెంపుల్ చైర్మెన్ సతీష్ కులకర్ణి రాయికోడ్ మండల నాయకులు మొహమ్మద్ రఫిక్ మియా రాజు కురుమ రాజేందర్ పటేల్ సంగమేష్ వీరేశం రాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోహన్ గ్రామస్తులు పాల్గొన్నారు



ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక

29-09-2026

# కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజనుల ధర్నా..

**-హాజీపూర్ తాండా భూములకు పట్టా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్**



సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తాండాకు చెందిన 70 గిరిజన కుటుంబాలకు భూములపై పట్టా హక్కు పత్రాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోతీరామ్ నాయక్ మాట్లాడుతూ.. హాజీపూర్ తాండాకు చెందిన గిరిజన కుటుంబాలు గత 60 సంవత్సరాలుగా సర్వే నంబర్ 66లో 40 ఎకరాలు, 176లో 13 ఎకరాలు, 177లో 40 ఎకరాలతో పాటు మరో 40 ఎకరాల పోడు భూమిని సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఇంతకాలంగా సాగులో ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క గుంట భూమికి కూడా పట్టా హక్కు పత్రాలు అందలేదన్నారు. అటవీ అధికారులు తండావాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ కేసులు పెడతామని, జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన గిరిజనుల భూములను సర్వే చేసి హక్కు పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే భూములపై సమగ్ర సర్వే నిర్వహించి 70 గిరిజన కుటుంబాలకు పట్టా హక్కు పత్రాలు అందించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు మోతీరామ్ నాయక్ తెలిపారు. గిరిజనులకు అన్యాయం జరిగితే గిరిజన సంఘం ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చౌహాన్ వినోద్ నాయక్, ఎంపీటీసీ కిషన్ నాయక్, నరేష్ నాయక్, శంకర్ నాయక్, దేవుల నాయక్, సురేందర్ నాయక్, దేవి సింగ్, రెడ్డి నాయక్, బిఖ్యా నాయక్, ముద్రచా నర్సింగ్ నాయక్, తర్య నాయక్, లూనావత్ లాలు నాయక్, రామ్చంద్ నాయక్, సరియా నాయక్‌తో పాటు గిరిజన రైతులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ భారీ నిరసన..

**-ఎస్ఐఆర్ ప్రక్రియపై అభ్యంతరాలు..**

**-ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం**

సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)

ఓటు హక్కు పరిరక్షణ, పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ తదితరులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని, ఆయనపై విచారణ జరిపి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఈసీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల సంఘంపై ప్రభావం చూపుతున్నారని ఆరోపించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను కొనసాగిస్తూ, వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో తిరిగి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. నిరసన అనంతరం కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఓటు హక్కు పరిరక్షణ, ఓటర్ల జాబితాలో పారదర్శకత, ఎస్ఐఆర్ ప్రక్రియపై తమ అభ్యంతరాలు, డిమాండ్లను కలెక్టర్‌కు



వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి అర్హుడి ఓటు హక్కు రక్షించబడేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, పండ్ల రాజు తదితరులతో పాటు వివిధ కాంగ్రెస్ సెల్‌ల అధ్యక్షులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

**-ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి. దానకిశోర్**





సెప్టెంబర్ 28 (ప్రజాదివాస్)

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి. దానకిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడిఓసి)లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యామ్ ( హెచ్ ఏ ఎం) రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, గ్రామ సమైక్య అదనపు భవనాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వి.బి.-జి-రామ్, లింక్ రోడ్ల వివరాలను విడివిడిగా నివేదించాలని, పరిపాలనా అనుమతులు పొంది 60 రోజులు దాటినా పనులు ప్రారంభించని వాటిపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రహదారి పనులను రెండు కేటగిరీలుగా వర్గీకరించాలని సూచించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన మట్టి, లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చడం, ఉపాధి హామీ పథకం ( ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జీ.ఎస్.) కింద చేపట్టే రోడ్ల పనులను ప్రత్యేకంగా గుర్తించాలని తెలిపారు. ప్రతి బొట్టు నీటిని ఒడిసిపట్టాలి భూగర్భ జలమట్టాలను పెంచేందుకు 'జలసిరి' కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని దానకిశోర్ సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి ఊరికి ఊటకుంట నిర్మించేలా ప్రజలు, రైతులను చైతన్యపరచాలని తెలిపారు. వర్షపు నీటిని ప్రతి బొట్టునూ సంరక్షించడం ద్వారా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించవచ్చన్నారు. గ్రామీణ నీటి సరఫరా పథకాల ద్వారా ప్రజలకు నిరంతరం పరిశుభ్రమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్లు, పంపింగ్ వ్యవస్థల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఐడిఓసి ప్రాంగణంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి. దానకిశోర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తదితరులు మొక్కలు నాటారు. నీటి సంరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను అధికారులు, స్థానికులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కమిషనర్ శ్రీలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఎన్‌సీ జగదీష్, వివిధ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చలో సిరిసిల్ల పోస్టర్ల ఆవిష్కరణ..

సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

ఈ నెల 30న సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ 'చలో సిరిసిల్ల' పోస్టర్లను సోమవారం కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు పండ్ల రాజు పోస్టర్లను విడుదల చేశారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.



# సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలపై సమీక్ష..

సెప్టెంబర్ 28 ప్రజా దివాస్






తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులు తదితర అంశాలపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి.వి. విక్టర్, డి.ఎస్.సి.డి.ఓ. పి. వెంకటేష్, డి.టి.డి.ఓ. సౌజన్య, డి.బి.సి.డి.ఓ. నర్సయ్య, డి.ఈ.ఓ. మల్లికార్జున్ పాల్గొన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు, భద్రతతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలను సమర్థవంతంగా కల్పించడంపై వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధానంగా చర్చించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు..




సెప్టెంబర్ 28 ప్రజా దివాస్

కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తాలో కామ్రేడ్ భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ, పీడీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల్‌రాజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న వయస్సులోనే దేశానికి స్వాతంత్ర్యం రావాలని ఆకాంక్షించిన భగత్ సింగ్, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. 7 ఏళ్ల వయస్సు నుంచి 23 ఏళ్ల వయస్సు వరకు దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన సాగించిన పోరాటాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించి, ప్రజాస్వామ్య పద్ధతుల్లో హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత కోర్రి శివకుమార్, వడ్ల చంద్రకాంత్, బాలకృష్ణ, వడ్ల బసవరాజు, చామకురా రాజు, నారం శేఖర్, అరిగే నరేష్, షేక్ సమీర్, కుర్రి కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్సెటీ సంస్థను సందర్శించిన నెమ్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..

సెప్టెంబర్ 28 ప్రజా దివాస్






కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్సెటీ)ను నెమ్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్సెటీ సంస్థలో నిర్వహిస్తున్న వివిధ ఉచిత శిక్షణ కోర్సుల గురించి విద్యార్థులు వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న మగ్గం వర్క్ శిక్షణ కోర్సు గురించి సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకుని, శిక్షణకు సంబంధించిన వివరాలను విద్యార్థులు నమోదు చేసుకున్నారు. గ్రామీణ ప్రాంత యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆర్సెటీ ద్వారా అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్సెటీ సంస్థ ప్రతినిధులు జీవన్ నాయక్, సార్థిక, శ్రీకాంత్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా యువతే దేశానికి బలం..

**-నశాముక్త యువతతోనే వికసిత భారత్ సాధ్యం: డాక్టర్ సౌజన్య**



సెప్టెంబర్ 28 (ప్రజాదివాన్)
కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "నశాముక్త యువత--వికసిత భారత్" సంకల్పంలో భాగంగా విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ.. ఎలాంటి హానికరమైన మత్తుపదార్థాలనూ వినియోగించకుండా ఉండటంతో పాటు, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని సూచించారు. మత్తుపదార్థాల వినియోగం ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఆరోగ్యకరమైన, చైతన్యవంతమైన, బలమైన యువతను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, సమాజంలోని ప్రతి ఒక్కరికీ మత్తుపదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మత్తుకు దూరంగా ఉంటూ, నైతిక విలువలను పాటిస్తూ నశాముక్త సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.
అనంతరం విద్యార్థులతో మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా వాటికి దూరంగా ఉండేలా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఆశా కార్యకర్త లావణ్య, ఆరోగ్య సిబ్బంది, గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- స్వచ్ఛ గ్రామాలతోనే వికసిత్ భారత్ సాధ్యం..**
**- స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంపై వార్త**



సెప్టెంబర్ 28 (ప్రజాదివాన్)
"స్వచ్ఛతా మే సహభాగ్; స్వచ్ఛ భారత్, వికసిత్ భారత్" అనే థీమ్‌తో స్వచ్ఛతా హి సేవా (ఎస్.హెచ్.ఎస్)-2026 కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సోమవారం కామారెడ్డి జిల్లాను సందర్శించి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా ప్రతిజ్ఞ, శ్రమదానం, సఫాయ్ మిత్రుల సన్మానం, చెత్తకుండీల ఏర్పాటు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ నిబంధనలు (ఎస్.డబ్ల్యూ.ఏం. రూల్స్)-2026పై ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులు, పంచాయతీ ప్రతినిధులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వ్యర్థాలను నాలుగు రకాలుగా వేరు చేసి సేకరించే విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, చెత్తను కాల్చడం, కాలువల్లో వ్యర్థాలను పారవేయడం పూర్తిగా నివారించాలని సూచించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, స్వచ్ఛ గ్రామాల నిర్మాణం ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలలో ఎస్.హెచ్. ఎస్.-2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, డీపీవో, డీఆర్డీవో తదితర అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఆయిల్‌ఫెడ్ భూముల పరిరక్షణకు అశ్వారావుపేట రైతుల ధర్నా






సెప్టెంబర్ 28 (ప్రజాదివాన్)
ఆయిల్‌ఫెడ్‌కు కేటాయించిన భూములను పరిరక్షించాలని డిమాండ్ హైదరాబాద్‌లోని ఆయిల్‌ఫెడ్ భూములను పరిరక్షించడంతో పాటు, రైతుల ప్రయోజనాల కోసం ఆ భూములను తెలంగాణ ఆయిల్‌ఫెడ్ సంస్థ ఆధీనంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అశ్వారావుపేటకు చెందిన ఆయిల్‌పామ్ రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించారు. అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలోని ప్లాట్ నెం.1లో నూనె మిల్లు ఏర్పాటు కోసం గతంలో ఏపీఐఐసీ భూమిని కేటాయించినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. అనంతరం లీజు నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో ప్రభుత్వం లీజును రద్దు చేయడం, సుప్రీంకోర్టు కూడా ఆ రద్దును సమర్థించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆ తర్వాత మిగిలిన 15,984.50 చదరపు గజాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఏ పి ఆయిల్ ఫెడ్ కు కేటాయించినట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. దీనికి సంబంధించి జి.ఓ.ఎం.ఎస్. నెం.93 ద్వారా కేటాయింపు జరిగినట్లు పేర్కొన్నారు. అయితే అనంతర పరిణామాల్లో జి.ఓ.ఎం.ఎస్. నెం.366 ద్వారా లీజు పునరుద్ధరణ చేసి, ఏపీ ఆయిల్ పేడ్ కు జరిగిన కేటాయింపును రద్దు చేసిన అంశాన్ని రైతు సంఘం నాయకులు ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై పలు న్యాయపరమైన చర్యలు, ప్రభుత్వ స్థాయిలో సమావేశాలు, షోకాజ్ నోటీసులు జరిగినట్లు తెలిపారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం ఈ భూములు టీజీ ఆయిల్ పెడ్ పరిధిలోకి వచ్చాయని, సంస్థ స్వాధీనాన్ని కొనసాగిస్తూ భూమిపై హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు కోరారు. ప్రస్తుతం సుమారు 16 వేల చదరపు గజాల విలువైన 500 కోట్ల రూపాయల భూమిని ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకు 87 కోట్లకు కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆందోళన తమకు ఉందని రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో భూమిని ప్రైవేటు ప్రయోజనాలకు కాకుండా రైతుల ప్రయోజనాల కోసం టీజీ ఆయిల్ఫేడ్ కే కేటాయించి, ఆయిల్‌పామ్ పరిశ్రమ అభివృద్ధికి వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. "రైతుల ప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన విలువైన భూమిని కాపాడుకోవడం కోసం మా పోరాటం కొనసాగుతుంది. ఆయిల్‌ఫెడ్ సంస్థను బలోపేతం చేసి, రైతులకు మేలు చేసే విధంగా ఈ భూమిని వినియోగించాలి" అని రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు సంఘ నాయకులలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ గ్రోయర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు తుంబూరి ఉమామహేశ్వర రెడ్డి కార్యదర్శి కొక్కెరపాటి పుల్లయ్య. ఆ సంఘ కార్య వర్గ సభ్యులు కారం శ్రీరాములు. చెలికాని సూరిబాబు. మరియు రాము. అబ్బులు ,పిట్టల అర్జున్ , సీసం రాంబాబు. దొడ్డ లక్ష్మీనారాయణ

# అదనపు కలెక్టర్లుగా జెడ్పీ సీఈఓలకు అవకాశం ఇవ్వాలి..

**-పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వినతి**



సెప్టెంబర్ 28 (ప్రజాదివాన్)
ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల పరిధిలోని పది జిల్లాలకు చెందిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారులు (జెడ్పీ సీఈఓలు), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు (డీఆర్డీఓలు) సోమవారం కామారెడ్డిలో నిర్వహించిన ఎల్నినో, వి.బి.-జి.రామ్.జి., ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల సమీక్ష సమావేశానికి హాజరైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పంచాయతీరాజ్ శాఖలో సీనియర్లుగా, స్థానిక సంస్థల పరిపాలనపై సుదీర్ఘ అనుభవం కలిగిన జెడ్పీ సీఈఓలు, డీఆర్డీఓలను పక్కనపెట్టి రెవెన్యూ శాఖకు చెందిన జూనియర్ అధికారులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా నియమించడం వల్ల స్థానిక సంస్థలపై సమీక్షలు, పరిపాలనా కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో నిర్వహించలేకపోతున్నారని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న, భవిష్యత్తులో ఏర్పడే అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పోస్టుల్లో అర్హత, అనుభవం కలిగిన జెడ్పీ సీఈఓలను పదోన్నతి లేదా తగిన నియామక ప్రక్రియ ద్వారా నియమించాలని కోరారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల పరిపాలనలో తమకు ఉన్న సుదీర్ఘ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తమ అనుభవం, సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని జెడ్పీ సీఈఓలు, డీఆర్డీఓలు కోరారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**- సారపాక బూర్గంపాడు రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలి**
**- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సిపిఎం బృందం**




సెప్టెంబర్ 28 (ప్రజాదివాన్)
బూర్గంపాడు: అర్హులైన పేదలకు రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటే శ్వర్లు ఆధ్వర్యంలో బృందం ఫిర్యాదు చేసింది. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా వాణిలో సిపిఎం బృందం పలు సమస్యలపై వినత పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటే శ్వర్లు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పెండిం గ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. సార పాక -బూర్గంపాడు గ్రామాల మధ్య రహదారి పూర్తిగా గోదావరి వరదలు , అకాల వర్షాలతో పాడైపోయిందని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రజలు ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలను పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే ఈ రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి పథకాలలో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. వృద్ధాప్య పింఛన్లు,వితంతు పింఛన్లు, వికలాంగుల పింఛన్లు కొత్తవి త్వరగా మంజూరు చేయాలని ఆయన అన్నారు. ప్రభు త్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు పింఛన్లను వెంటనే పెంపు చేయాలని ఆయన అన్నారు. ప్రధానంగా సారపాక -బూర్గంపాడు గ్రామాల మధ్య ఉన్న రహదారి పూర్తిగా పాడైపోవడం వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ రోడ్డు మరమ్మత్తులపై ప్రభుత్వం దృష్టి నిలపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు బి రాము, కె.ప్రతాప్ తదితరులు

# CMRF చెక్కులు పంపిణి చేసిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు , స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి లబ్ధిదారులకు జవీ=ఖీ చెక్కులు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఇటీవల నియోజకవర్గం వ్యాప్తంగా పలు రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో వైద్య సేవలు పొందిన 136 మంది లబ్ధిదారులకు సోమవారం అయన సంబంధిత చెక్కులను అందజేశారు.

# డా.పెసరు విజయచందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గీసుగొండ బిజెపి నాయకులు




సెప్టెంబర్ 28 (ప్రజాదివాన్)
హనుమకొండ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బీజేపీ నాయకులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ని బీజేపీ గీసుకొండ మండల కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ములక ప్రసాద్ ,చొక్కం శ్రీనివాస్, జాన్ విక్రమ్, తుమ్మలపల్లి శంకర్ రావు, కత్తి వెంకటేశ్వర్లు, ఎంబడి రాజశేఖర్, అటుకుల గోపి, తిరుపతిరెడ్డి, కందికొండ ప్రదీప్, మాడిశెట్టి రాము, సంతోష, చల్లా సాంబరాజు, వార్డు నెంబర్ మరిపూడి రోశయ్య, అరకట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.